క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



సలావుద్దీన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఏఈవోలు

గంభీరావుపేట: మండల వ్యవసాయాధికారిగా మహ్మద్ సలావుద్దీన్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఏఈవోలు ప్రవీణ్, సాయి, రాకేశ్, సందీప్ పుష్పగుచ్ఛమందించి శుభాకాంక్షలు తెలిపారు.



అనూష

ముస్తాబాద్: మండల వ్యవసాయాధికారిగా కస్తూరి అనూష శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముస్తాబాద్ ఏవో వెంకటేశ్ కేశవపట్నంకు బదిలీ అయిన సంగతి విదితమే. నూతన నియామకాల్లో ప్రతిభ చాటిన అనూష.. తొలి పోస్టింగ్‌లో ముస్తాబాద్ మండల వ్యవసాయాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. రైతులందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అనూష తెలిపారు. ఏఈవోలు శుభాకాంక్షలు తెలిపారు.

డిగ్రీ విద్యార్థులకు క్రికెట్ పోటీలు



విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న ప్రిన్సిపాల్

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. శుక్రవారం పోటీలను కేజీ టు పీజీ విద్యాసంస్థల క్రీడా మైదానంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి ప్రారంభించారు. కళాశాల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోఆర్డినేటర్ ధర్మపురి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

గంభీరావుపేట: కొత్తపల్లికి డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొౌటే గణేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక సాయం

చందుర్తి: ఓ నిరుపేద విద్యార్థిని తండ్రి మృతి చెందగా.. పాఠశాల ఉపాధ్యాయులు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎన్గల్ గ్రామానికి చెందిన వాసం ప్రసాద్‌కు ఇద్దరు కూతుళ్లు. కూలి పని చేసి కుటుంబాన్ని పోషించే ప్రసాద్ వారం రోజుల క్రితం అనారోగ్యం బారిన పడి మృతిచెందాడు. ప్రసాద్ పెద్ద కూతురు మహనీయ ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతోంది. ఏడాదిన్నర చిన్న కూతురు ఉంది. ఉపాధ్యాయులందరూ కలిసి రూ.5వేలను ప్రధానోపాధ్యాయుడు గుర్రం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

ఎల్లారెడ్డిపేట: రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దని ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఫ్లెక్సీలతో ప్రచారం చేపట్టారు. రోడ్లపై వడ్ల కుప్పలు ఆరబోయడం ద్వారా ప్రమాదాలు జరిగితే సదరు రైతే బాధ్యుడు అవుతాడని ఎస్సై హెచ్చరించారు. రైతులు సామాజికంగా ఆలోచించి రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దని, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు గతంలో అనేకం జరిగాయని, రైతులు ఇక నుంచైనా రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దని కోరారు.

అంధకారంలో నాలుగు గ్రామాలు

ఎల్లారెడ్డిపేట: కోరుట్లపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సమస్యలు రావడంతో దాని పరిధిలోని నాలుగు గ్రామాల్లో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. సబ్‌స్టేషన్ పరిధిలోని సింగారం, కోరుట్లపేట, బొప్పాపూర్, గొల్లపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుంది. ఆ సబ్‌స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం మెయింటనెన్స్ పనులు చేయడంతో ఆ నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాత్రి పొద్దుపోయే వరకు కరెంట్ సరఫరాను పునరుద్ధరించకపోవడంతో ఆయా గ్రామీణులు చీకట్లోనే గడిపారు. గతంలో ఎల్లారెడ్డిపేట సబ్‌స్టేషన్‌లోని అర్బన్ ఫీడర్ ద్వారా కరెంట్ సరఫరా అయ్యేదని, కోరుట్లపేట సబ్‌స్టేషన్‌కు అనుసంధానించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నూతన లేబర్ కార్డులు అందించాలి

సిరిసిల్లటౌన్: భవన కార్మికులకు నూతన లేబర్ కార్డులు అందించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాములు కోరారు. సిరిసిల్ల కార్మిక భవన్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో మాట్లాడారు. లేబర్ కార్డుల ఆన్‌లైన్ సైట్ రెండు నెలలుగా పని చేయడం లేదన్నారు. ఫలితంగా కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ పెండింగ్‌లో ఉంటున్నాయని అన్నారు. నాయకులు పాపనాటి రవి, శీలం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో మెరుగైన వసతులు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మోడల్ స్కూల్‌లో విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆది

కోనరావుపేట: ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఇబ్బందులున్నాయా అని విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో శుద్ధజల కేంద్రంలో ఇబ్బంది ఉందని తెలపగా.. దానిని పరిశీలించి నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్‌కు బోర్ మోటార్, వంట గది షెడ్డు మంజూరు చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం సరైన సమయానికి బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

మండల పరిషత్‌లో విప్ మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నాయా అని తెలుసుకున్నారు. ఇటీవల దసరా, బతుకమ్మ పండుగ విజయవంతంగా నిర్వహించడంపై అభినందించారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఏపీవో శ్రీనివాస్, ఎంఈవో మురళినాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.



ముస్తాబాద్: ముస్తాబాద్ కూరగాయల మార్కెట్‌లో జనావాసాల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. నిత్యం మార్కెట్‌కు వచ్చే ప్రజలతోపాటు వ్యాపారులతో రద్దీగా ఉండే ప్రదేశంలో ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉందని పేర్కొంటున్నారు. సెస్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
విష్ణుతేజ, సెస్ ఏఈ, ముస్తాబాద్, సెల్ నం.: 9440814079

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

బెల్టుషాపు నిర్వహణకు వేలం.. నలుగురి అరెస్టు

సాక్షి స్పందన



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

తంగళ్లపల్లి: నిబంధనలకు విరుద్ధంగా గ్రామంలో బెల్టుషాపు నిర్వహించేందుకు వేలం పాట వేసిన నలుగురు వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. రాళ్లపేటలో బెల్టుషాపు నిర్వహించేందుకు వేలం పాట నిర్వహించారని తెలుపుతూ బుధవారం సాక్షి కథనం ప్రచురించింది. విచారణ చేపట్టిన పోలీసులు వేలం పాట నిర్వహించిన మాజీ సర్పంచ్ బాలసాని పరశురాం, గ్రామ పెద్ద మనుషులు బొద్దుల పరశురాం, గౌర అంజయ్య, సోమ ఎల్లయ్యపై శుక్రవారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన గణాది శ్రీకాంత్ అనే వ్యక్తి వేలం పాటలో బెల్టుషాపును రూ.66,500కు పాడుకోగా.. అతడిని బెదిరించి రూ.33వేలు రిమాండ్‌కు తరలించిన పెద్ద మనుషులు తీసుకున్నారన్నారు. శ్రీకాంత్ కాకుండా ఇతరులు బెల్టుషాపు నిర్వహిస్తే రూ.50వేలు జరిమానా విధిస్తామని హుకుం జారీ చేశారని తెలిపారు. సోమ ఎల్లయ్య పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనమందించాలి



బోధనపై విద్యార్థులనడిగి తెలుసుకుంటున్న ఎంఈవో

చందుర్తి: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని చందుర్తి ఎంఈవో వినయ్‌కుమార్ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. సనుగుల ప్రాథమిక పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన వంట గది పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. విద్యాబోధనపై విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు కట్కూరి ముఖేశ్, ఉపాధ్యాయులు నాగమణి, హరిప్య ఉన్నారు.

మెప్మా సీవోకు నివాళి



నివాళి అర్పిస్తున్న జిందం కళ

సిరిసిల్లటౌన్: మెప్మా కోఆర్డినేటర్‌గా పని చేస్తూ అనారోగ్యంతో మృతిచెందిన రాజమణికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ నివాళి అర్పించారు. కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలలు వేశారు. కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికులకు బహుమతులు

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన వారు టికెట్ వెనకాల ఫోన్ నంబర్ రాసి డ్రైవర్ వెనకల సీటు వద్ద ఉన్న ఫిర్యాదుల బాక్స్‌లో వేయగా.. 15 రోజులకోసారి లక్కీ డ్రా పద్ధతిలో విజేతలకు బహుమతులు అందిస్తున్నారు. మొదటి బహుమతి రోజా, రెండో బహుమతి వెనిల, మూడో బహుమతి సుజాతకు డిపో మేనేజర్ శ్రీనివాస్ అందజేశారు. సిబ్బంది సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

కోనరావుపేట: నాగారం గ్రామ మాజీ సర్పంచ్ మ్యాకల భూమయ్యను ప్రతిమ ఆస్పత్రి బాధ్యులు డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు శుక్రవారం పరామర్శించారు. భూమయ్య కాలు ఇటీవల విరిగింది. ఆపరేషన్ అనంతరం ఇంటికి వచ్చిన భూమయ్యను వికాస్‌రావు, దీప పరామర్శించారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో శుక్రవారం సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	08	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	07	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	05	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	08	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	06	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	10	560
నందీశ్వర సూట్స్	04	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	10	448
పార్వతీపురం స్పెషల్	04	672
పార్వతీపురం సాధారణ	10	336

- వేములవాడ

నిధుల మంజూరుపై హర్షం



సీఎం, మంత్రులు, విప్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

రుద్రంగి: మండల అభివృద్ధికి రూ.2.12కోట్ల నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి గ్రామ ప్రజలు, నాయకులు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. డీసీసీ కార్యదర్శులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, చెలుకల తిరుపతి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, నాయకులు ఎర్రం గంగనర్సయ్య, దేశవేని శ్రీనివాస్, భూమేశ్, చిత్తి పాక మల్లయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్ పాల్గొన్నారు.

చందుర్తి: సనుగుల గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. సనుగుల గ్రామంలోని గంగిరెద్దులవాడ శివారు ప్రాంతంలో 100 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేయడాన్ని హర్షిస్తూ క్షీరాభిషేకం చేశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కుమార్, సనుగుల సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, నాయకులు అంజయ్య, ఏగోలపు శ్రీనివాస్‌గౌడ్, కమలాకర్‌రావు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల రికార్డులు సేకరించాం

ముస్తాబాద్: మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల రికార్డులను సేకరించామని ఎంఈవో రాజిరెడ్డి తెలిపారు. పాఠశాలల అనుమతులు, స్కూల్ బస్సులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను తీసుకున్నామన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలను ఎల్లవేళలా ఆదుకుంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 70 మంది లబ్ధిదారులకు రూ.13,80,000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, పసుల వెంకటి, అనంతగిరి వినయ్‌కుమార్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కనగర్తి, మర్తనపేట గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కనగర్తిలో నార్ల భూమయ్యకు రూ.25వేలు, రావులపెల్లి దేవేంద్రకు రూ.60వేలు, జిల్లెల్ల లస్మయ్యకు రూ.17,500, వంగపెల్లి రాజుకు రూ.7,500 చెక్కులను అందించారు. మర్తనపేటలో ఏసె భూమయ్యకు రూ.25వేలు, ఏసె లక్ష్మికి రూ.25వేలు, కస్తూరి లావణ్యకు రూ.23,500 చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందించారు. వంగపెల్లి దేవరాజు, బోనాల పునీత్, రాకేశ్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: రైతుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మోహినికుంటలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణీనర్సింలు, గోపాల్‌రావు, రమేశ్, వుచిడి బాల్‌రెడ్డి, నాంపెల్లి, కుమార్, సత్తయ్య, రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు



సముద్రలింగాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్

గంభీరావుపేట: రైతులు తాము పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని, దానికోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గంభీరావుపేట ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. సముద్రలింగాపూర్, మల్లారెడ్డిపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, మాజీ సర్పంచులు భూమరాజం, శెట్టి రవి, మాజీ ఎంపీటీసీ పర్శరాములు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు హమీద్, ఏఎంసీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన విజయను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సన్మానించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. హమీద్, అంజిరెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని బొప్పాపూర్ ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరా బేగం అన్నారు. బొప్పాపూర్ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, డీటీ సత్యనారాయణ, బాలయ్య, లక్ష్మారెడ్డి, బుచ్చాగౌడ్, శ్రీనివాస్, గణేశ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పక్షం రోజులకే మృతిచెందిన రాజన్న కోడె

కోనరావుపేట: రైతులకు పంపిణీ చేసిన రాజన్న కోడె పక్షం రోజులకే మృతిచెందింది. కనగర్తికి చెందిన బడే స్వామిదాస్‌కు ఈనెల 1న రాజన్న ఆలయ అధికారులు కోడెను పంపిణీ చేశారు. ఆ సమయంలోనే కోడె అనారోగ్యంతో బాధపడుతోంది. తన చేను వద్దకు తెచ్చుకున్న కోడెకు 15 రోజులుగా చికిత్స అందించినా.. గురువారం రాత్రి మృతిచెందింది. కోడెను ఖననం చేశారు.

విలేకరినంటూ అక్రమ వసూళ్లు?

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో ఒకరు విలేకరినంటూ చెప్పుకుంటూ పలువురు స్క్రాప్ వ్యాపారులను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మండల కేంద్రంలో ఇనుప సామగ్రి వ్యాపారం చేసే వారే లక్ష్యంగా వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. సీనియర్ విలేకరిని అని చెప్పుకుంటూ మండల కేంద్రానికి చెందిన వ్యక్తే ఈ వసూళ్లకు పాల్పడ్డాడని స్క్రాప్ వ్యాపారులు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు జంకుతున్నట్లు తెలిసింది. ఇతని వ్యవహారంపై పోలీసులు దృష్టి పెట్టాలని బాధితులు కోరుతున్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సభ్యత్వ నమోదులో బాల్‌రెడ్డి తదితరులు

బోయినపల్లి: ప్రధాని ఆధ్వర్యంలో అన్ని సామాజికవర్గాల వారికి అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జాడి బాల్‌రెడ్డి అన్నారు. నర్సింగాపూర్ గ్రామంలో రెడ్డవేని రాజు ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదును శుక్రవారం ప్రారంభించారు. నియోజకవర్గ కోకన్వీనర్ ఉదారి నర్సింహాచారి, రాజు తదితరులున్నారు.

ఇల్లంతకుంట: కందికట్కూర్ గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి నాయకుడు కరివేద మహిపాల్‌రెడ్డి, ప్రశాంత్, అనిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఓటరు సభ్యత్వ నమోదు

కోనరావుపేట: నిజామాబాద్ పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంగల మహేశ్, వనపర్తి వెంకటేశ్ ప్రారంభించారు. వెంగళ మహేశ్ మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. పీఆర్టీయూటీఎస్ అధికార అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. షాబుద్దీన్, వినోద్‌కుమార్, పోతుగంటి శ్రీనివాస్, అరుకాల బాల్‌రెడ్డి, ఆకుల రాము, గొట్టిముక్కల శేఖర్, కనపర్తి బ్రహ్మం, మీసాల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

ఎల్లారెడ్డిపేట: యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం నాయకుడు శ్రీధర్‌రెడ్డి అన్నారు. అల్మాస్‌పూర్ గ్రామంలో కళాప్రదర్శనలను శుక్రవారం నిర్వహించారు. శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీను, పర్శరాములు, గణేశ్ ఉన్నారు.

విద్యాసమస్యలపై ఉద్యమిస్తాం

ఎల్లారెడ్డిపేట: విద్యాసమస్యలపై ఉద్యమిస్తామని బీఆర్ఎస్వీ నాయకుడు వాసరవేణి దేవరాజు అన్నారు. ఎల్లారెడ్డిపేటలో విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలుగా విద్యాసమస్యల పరిష్కారంలో కృషి చేయడం లేదన్నారు. అనిల్, నాగరాజు, ప్రమోద్, ఆశీర్వాదం, జుబేర్ తదితరులున్నారు.

అనారోగ్యంతో యువతి మృతి



సారిక(ఫైల్)

వేములవాడఅర్బన్: సంకెపల్లికి చెందిన కొండ శ్రీనివాస్-భవాని దంపతుల చిన్న కూతురు సారిక(18) చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న యువతిని ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు బంధువులు తెలిపారు.

బెదిరించి డబ్బులు తీసుకున్న వ్యక్తి రిమాండ్

సిరిసిల్లఅర్బన్: బెదిరించి డబ్బులు తీసుకున్న వ్యక్తిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తంగళ్లపల్లి ఎస్సై రామ్మోహన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. ఇల్లంతకుంట మండలం తెనుగువానిపల్లెకు చెందిన కంసాని ఆంజనేయులు నాలుగు రోజుల క్రితం తంగళ్లపల్లి మండలం సారంపల్లి శివారులో లారీని అడ్డుకోవడంతోపాటు డ్రైవర్‌ను బెదిరించి రూ.10వేలు వసూలు చేశాడు. దీనిపై విచారణ చేపట్టి సదరు ఆంజనేయులును శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

వ్యక్తి అరెస్టు

చందుర్తి: గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న లింగంపేట గ్రామానికి చెందిన మ్యాకల రాహుల్‌ను శుక్రవారం శంషాబాద్ ఎయిర్ పోర్టు వద్ద పట్టుకున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మల్యాల గ్రామ శివారులోని చర్చి వద్ద జూలై 1న వాహనాలు తనిఖీ చేస్తుండగా.. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన చేపూరి రోహన్ గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. వాహనంపై నుంచి దూకి రాహుల్ పారిపోయాడు. రోహన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. రాహుల్ శంషాబాద్ ఎయిర్ పోర్టు వద్ద కేఎఫ్‌సీలో పని చేస్తున్నాడన్న సమాచారం మేరకు చందుర్తి పోలీసులు వెళ్లి తీసుకొచ్చారు. శుక్రవారం సాయంత్రం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు.



మాట్లాడుతున్న సిద్ధం వేణు, నర్సింహారెడ్డి

ధూంధాంకు తరలిరావాలి

ఇల్లంతకుంట: మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం గార్డెన్‌లో జరిగే అలయ్ బలయ్ ధూంధాం సాంస్కృతిక కార్యక్రమాలకు ఇల్లంతకుంట మండల ప్రజలు తరలిరావాలని ఇల్లంతకుంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సిద్ధం వేణు కోరారు. శుక్రవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమం ఈనెల 20న ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ ఒగ్గు నరసయ్యయాదవ్, మోహన్‌రావు, రాజుగౌడ్, ఓర్సుల రాములు, ఎంద్ర చందన్, కూనబోయిన రఘు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి

సిరిసిల్ల అర్బన్: మాకోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను మాకే కేటాయించాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాల, మాదిగలకు సిరిసిల్ల పట్టణం, శాంతినగర్‌లో బెనిఫిషరి కంట్రిబూషన్ కింద కేటాయించిందన్నారు. అక్కడ మేము బేస్‌మిట్‌లు కట్టుకున్నామని, కాని అక్కడ కరెంట్, నీళ్ల వసతుల్లేక ఉండలేకపోయామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బైపాస్ రావడంతో భూములకు విలువ పెరిగిందని, దీంతో కేటీఆర్ కన్ను పడి మమ్మల్ని పిలిపించి ఇక్కడ నర్సింగ్ కాలేజ్, అంబేద్కర్ భవనం కడతామని మమ్మల్ని ఒప్పించి మీకు డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని అన్నాడని, కాని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాలేదని అన్నారు. కత్తెర దేవదాస్, ఆకునూరి బాలరాజు, నక్క నర్సయ్య, గడ్డం కిరణ్, ఆకునూరి బాలకిషన్, త్యాగరాజు, నారాయణ, రవి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.